క్లుప్తంగా

ఆర్టీసీ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోండి

తుని: ఆర్టీసీ చేపట్టిన కార్గో సేవలను ప్రజలు, వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని తుని డిపో మేనేజరు కిరణ్‌కుమార్ కోరారు. పట్టణంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజరు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ గత నెల 26 నుంచి ఈ నెల 25 వరకు డోర్ డెలివరీ మాసోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో 50 కిలోల వరకూ బుకింగ్ చేసిన పార్శిల్‌ను 10 కిలోమీటర్ల పరిధిలో డోర్ డెలివరీ చేస్తారన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందవచ్చునన్నారు. అసిస్టెంట్ మేనేజరు, కళాసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కొత్తపాకలులో అంగుళూరి అరుణ్‌కుమార్ విగ్రహ ఆవిష్కరణ

తొండంగి: కొత్తపాకలు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎంపీపీ అంగుళూరి అరుణ్‌కుమార్ స్మారక విగ్రహాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా బుధవారం ఆవిష్కరించనున్నట్టు వైస్ ఎంపీపీ నాగం గంగబాబు తెలిపారు. ఉదయం పది గంటలకు కొత్తపాకలు గ్రామంలో జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

ఇష్టమైతేనే దీక్షలు చేపట్టండి

అన్నవరం: ఇష్టమైతేనే సత్యదీక్షలు చేపట్టాలని, ఎలాంటి ఒత్తిడి లేదని దేవస్థానం ఈఓ ఎస్ఎస్ చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతశౌచం, జాతశౌచం, అనారోగ్య కారణాలు ఉన్న వారు దీక్షకు దూరంగా ఉండొచ్చన్నారు. పసుపు వస్త్రాలు దీక్ష ప్రచారం కోసమేనని, పసుపు దుస్తులు ధరించడం ఇష్టం లేనివారు యూనిఫాంలో విధులకు హాజరుకావొచ్చని తెలిపారు.

సారా కేసులో ఇద్దరి అరెస్టు

తుని: పట్టణంలో సారా విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్టు స్థానిక పట్టణ సీఐ గీతా రామకృష్ణ తెలిపారు. మంగళవారం అందిన సమాచారం మేరకు ఇసకలపేట నుంచి ఉప్పరగుడెం రోడ్డులో పల్లంకుర్తి సత్తిబాబు 8 లీటర్ల సారాతో విక్రయిస్తుండగా ఎస్సై ఎన్.రామలింగేశ్వరరావు పట్టుకున్నారు. అలాగే గత నెల 16న కొండవారిపేట రావిచెట్టు వద్ద సారా కేసులో తప్పించుకున్న రౌతులపూడి మండలం లచ్చిరెడ్డి పాలెంకు చెందిన కొంకిపూడి సింహాచలాన్ని అరెస్టు చేశారు. ఈ ఇద్దరిని కోర్టులో హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించారని తెలిపారు.

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



కాట్రావులపల్లిలో బాలలకు స్వీట్లు పంపిణీ చేస్తున్న జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

జగ్గంపేట: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. కాట్రావులపల్లి గ్రామంలో దళితవాడలో సీఐ సూర్య అప్పారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మంగళవారం రాత్రి ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ప్రజలంతా ఐకమత్యంగా ఉండాలని, సమస్యలు ఇక్కడే పరిష్కారించుకోవాలన్నారు. బాలలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అంతకముందు వార్షిక తనిఖీల్లో భాగంగా జగ్గంపేట పోలిసు స్టేషన్‌లో రికార్డులు పరిశీలించారు.విలేకరులతో మాట్లాడుతూ జగ్గంపేటలో పోలీసు స్థలాలలో కాంప్లెక్స్ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. జాతీయ రహదారిపై ప్రమాదల నివారణకు అనేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎస్సై నాగార్జునరాజు పాల్గొన్నారు.

ట్రాక్టర్ నుంచి మంటలు

జగ్గంపేట: వెంగాయ్యమ్మపురంలో ఇటుకుల బట్టీలో పని చేస్తున్న ట్రాక్టర్ బ్యాటరీ వద్ద షార్టు సర్క్యూట్ జరిగి మంటలు వ్యాపించాయి. గ్రామస్తుల సమాచారంతో జగ్గంపేట అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. శుభలక్ష్మికి చెందిన ట్రాక్టర్ పాక్షికంగా కాలిపోయిందని, సుమారు రూ.80వేలకు పైగా నష్టం ఏర్పడిందని అగ్నిమాపక అధికారి లక్ష్మణరావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

కోటనందూరు: రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలైన సంఘటన జగన్నాథపురం సెంటర్లో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. జగన్నాథపురం గ్రామానికి చెందిన గుడివాడ అప్పలనాయుడు(70) వ్యవసాయ కూలిపని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా జగన్నాథపురం సెంటర్ వద్ద తుని నుంచి అల్లిపూడి వెళ్తున్న బైకు సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో అప్పలనాయుడి కాలుకి గాయమైంది. బాధితుడిని తుని ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

అక్రమ మద్యం అమ్మకాలపై దాడి

జగ్గంపేట: జ్యోతుల నెహ్రూ కాలనీలోని ఓ ఇంట్లో అక్రమంగా మద్యం అమ్మకాలపై జిల్లా డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో సెబ్ పోలీసులు దాడి చేశారు. మంగళవారం జరిగిన ఈ దాడులలో యానం నుంచితీసుకొచ్చి అమ్మకాలు చేస్తున్న 62 మద్యం సీసాలు, 72 బీర్ బొటిల్స్‌లతో ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్



గోనేడలో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

కిర్లంపూడి: ప్రస్తుతం అమలవుతున్న పథకాలన్నీ కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావాలని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. గోనేడలో సర్పంచ్ అల్లు విజయ్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ఏర్పాటు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చంటిబాబు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలన్నీ అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఆయనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నారు. తొలిత గ్రామ సచివాలయం–2 పరిధిలో ప్రజలకు పలు పథకాల ద్వారా అందించిన లబ్ధికి సంబంధించిన ప్రదర్శన బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జెడ్పీటీసీ సభ్యులు తోట గాంధీ, జ్యోతుల రామస్వామి, అరాట వెంకటరమణ, మోటేపల్లి లక్ష్మీగణేష్, పేపకాలయ గంగాధర్, దోమాల గంగాధర్, జనపరెడ్డి బాబు, బొజ్జపు శ్రీను, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

ఏలేశ్వరం: పట్టణంలోని 16వ వార్డులో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. అనంతరం సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శిడగం త్రివేణి, పార్టీ నాయకులు అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోవిందు, సామంతుల సూర్యకుమార్, పైల విజయ్‌కుమార్, దోకిషోర్, తొండారపు రాంబాబు, జువ్విన వీరరాజు, తదితరులు పాల్గొన్నారు. యర్రవరంలో పార్టీ మండల అధ్యక్షుడు అడపా పార్థసారథి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నీరుకొండ రామకుమారి, సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు తదితరు పాల్గొన్నారు.

శంఖవరం: కొంతంగి సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ పర్వత రాజుబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నరాల శ్రీను పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ తరుం రాజేశ్వరి, సర్పంచ్ దూడల రామస్వామి, ఎంపీటీసీ నడిగట్ల నానాజీ, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు ఈగల అప్పారావు, నాయకులు పాల్గొన్నారు.

గోకవరం: గంగంపాలెం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు సుంకర వీరబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న పథకాల బోర్డును ఆవిష్కరించారు. స్థానిక నాయకులు దొడ్డి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సీత దుర్గబాబు, ఎంపీడీఓ పద్మాజ్యోతి, ఏఈఓపీఆర్‌డీ రాజేశ్వరరావు, కార్యదర్శి గోవిందు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తుని: పట్టణంలోని 12 సచివాలయం పరిధిలో వీరవరపుపేట, బ్యాంకుకాలనీలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణి ఈ కార్యక్రమంలో పాల్గొని వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గం అధ్యక్షుడు ఏలూరి బాలు, గాంధీనత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్, జేసీఎస్ కన్వీనర్ పామర్తి మహేష్, ప్రభుత్వ బాలికల కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కలిదిండి సత్యనారాయణరాజు, జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు బోడపాటి శ్రీను, జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, ఎయిమ్ కన్వీనర్ కె.దిలీప్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: ఎస్ఎస్ పట్నంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు గొల్లు చినదివాణం పార్టీ శ్రేణులతో కలసి గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పథకాలు వివరించారు. వారితోపాటు ఏఎంసీ చైర్‌పర్సన్ జిగిరెడ్డి రమణమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జిగిరెడ్డి శ్రీను, స్థానిక నాయకులు ఉన్నారు.

తుని రూరల్: డి.పోలవరం సచివాలయం–1 పరిధిలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని విస్తతంగా నిర్వహించారు. మంగళవారం జేసీఎస్ ఇన్‌చార్జి సకురు నాగేంద్ర నెహ్రూ, ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము, వైస్ ఎంపీపీలు చిటికెల సత్యవతి, చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, ఆత్మ చైర్మన్ చోడ్రాజు రాంబాబురాజు, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు దుంగల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పోతల రమణ ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షుడు గంటా చక్రరావు, ఏఎంసీ డైరెక్టర్ అన్నంరెడ్డి వీర్రాఘవులు పాల్గొన్నారు.

తొండంగి: కోదాడలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నాగం గంగబాబు పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. నాయకులు కొయ్యా మురళి, దడాల విజయ్, గాబు రాజు, బూర్తి నాని, బూర్తి కృష్ణ, పార్టీ మండల కన్వీనర్ నూకరాజు, యూత్ కన్వీనర్ ఎ.ఏసుబాబు, సోమరాజు, విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడురూరల్: బురదకోట గిరిజన గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్, జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పంచాది వీరబాబు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ ఇన్‌చార్జి రామిశెట్టి చిన్నబాబు,వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను,ఏఎంసీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ,అన్నవరం ట్రస్ట్ బోర్డు నెంబరు దలే చిట్టిబాబు, సొసైటీ చైర్మన్ కొప్పన గంగారావు, బెహరా దొరబాబు తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తుని పట్టణం సచివాలయంలో సంక్షేమ, అభివృద్ధి పట్టికను ఆవిష్కరిస్తున్న సీపీ సుధారాణి, నాయకులు



గంగంపాలెంలో జగనన్న పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు వీరబాబు



కొంతంగిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పర్వత రాజుబాబు, మండల కన్వీనర్ నరాల శ్రీను

సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం

- రోడ్లు, భవనాల శాఖామంత్రి దాడిశెట్టి రాజా
- భీమవరపుకోటలో గడప గడపకూ మన ప్రభుత్వం

కోటనందూరు: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. మంగళవారం భీమవరపుకోటలో గడప గడకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సీఎం జగన్ పాలనపై అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను మంత్రి రాజా దృష్టికి తీసుకురాగా ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి అందిస్తున్న జగనన్న గోరుముద్ద(మధ్యాహ్నం భోజనం)పై ఆరా తీశారు. ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కుశరాజు, ఈఓపీఆర్డీ అరుణ్‌కుమార్, ఎంఈఓలు శ్రీనివాస్, మామిడి శేఖర్, పంచాయతీ కార్యదర్శి వి.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి పలువురు చేరిక

భీమవరపుకోటలో జరిగిన ×వై ఏపీ నీడ్స్ జగన్* కార్యక్రమానికి వచ్చిన రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా సమక్షంలో గ్రామంలోని టీడీపీకి చెందిన పలువురు కార్యకర్తలు మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరారు. గత ఎన్నికల్లో టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన గంటా అప్పారావు, సుదీర్ఘంగా టీడీపీకి సేవ చేస్తున్న అడ్వకేట్ అల్లంపల్లి ఆనందరావు, నేతల ఆశాలత, ముక్కుడుపల్లి చినదేవుడు, మాసా నూకరాజుతో పాటు మరో 50 మందికి మంత్రి దాడిశెట్టి రాజా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు, సర్పంచ్ జిగటాల వీరబాబు ప్రజల పక్షాన పోరాడుతున్న తీరుకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నట్టు వారు తెలిపారు. కొత్త, పాత కార్యకర్తలంతా సమన్వయంతో పని చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లగుడు శ్రీనివాసు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనరు చింతకాయల చినబాబు, సొసైటీ చైర్మన్ గొర్లి, రామచంద్రరావు, మాజీ చైర్మన్ నల్లమిల్లి గోవిందు, లోవదేవస్థానం మాజీ చైర్మన్లు లాలం బాబ్జీ, బొంగు ఉమారావు, కోఆప్షన్ మెంబర్ జిగటాల కోటసత్తిబాబు, ఏఎంసీ మండలాధ్యక్షుడు సుర్ల రాజు పాల్గొన్నారు.



భీమవరపుకోటలో మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా



భీమవరపుకోటలో టీడీపీ సర్పంచ్ అభ్యర్థిని వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా

సీఎం జగన్‌కు ప్రజలు అండగా ఉండాలి

ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

జగ్గంపేట: సంక్షేమ, అభివృద్ధిని చిత్తశుద్ధితో కొనసాగిస్తున్న ముఖయమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా ఉండాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. కాట్రావులపల్లి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాలను మంగళవారం ఆయన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పిట్టా సుగణరావు, వైఎస్సార్ సీపీ నేత సూరిమిల్లి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కార్యక్రమంలో ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో జరిగిన అభివృద్ధిని తెలిపే డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, మండల సచివాలయాల కన్వీనర్ బండారు రాజా, జిల్లా సాంస్కృతి విభాగం అధ్యక్షులు పెద్దాడ రాజబాబు, గ్రామ సర్పంచి పిట్టా సుగుణరావు, గ్రామ ప్రముఖులు సూరిమిల్లి రాంబాబు, పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు అధికారులు పాల్గొన్నారు.



కాట్రావులపల్లిలో అమలు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల అందజేత

కిర్లంపూడి: కెనారా విద్యాజ్యోతి పథకంలో భాగంగా వీరవరం జిల్లా ఉన్నత పాఠశాలలో ఆరుగురు మెరిట్ విద్యార్థునులకు మంగళవారం స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ కే.ఎస్‌పి నరసింహం మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సీ, ఎస్టీ మెరిట్ విద్యార్థులు ముగ్గురికి రూ.5000 చొప్పున, మరో ముగ్గురికి రూ.2500 చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేశామన్నారు. ఏబీఎం సౌజన్య, ఎం.ప్రశాంత్ కుమార్, సూర్యకుమారి,హెచ్‌ఎం దుర్గాప్రసాద్ ఉన్నారు.

గెద్దానాపల్లి ఐసీడీఎస్ సెంటర్ 104లో పిల్లలు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సత్యనారాయణమ్మ, స్థానిక ఉపాధ్యాయులు అరుణ, తల్లిదండ్రులు పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు.



వీరవరంలో మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న బీఎం కేఎస్‌పి నరసింహం

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ఏలేశ్వరం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ కవికొండల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శిడగం వెంకటేశ్వరరావు హాజరై జవహర్‌లాల్ నెహ్రూ, మహ్మాతాగాంధీ, సరస్వతీదేవి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పుస్తకపఠనం చేడయం ద్వారా విజ్ఞానం పెంపొందుతుందన్నారు మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ శిడగం త్రివేణి, కౌన్సిలర్ బదిరెడ్డి గోవిందు, సామంతుల సూర్యకుమార్, సుంకర రాంబాబు, పైల విజయ్‌కుమార్, సిరిపరపు రాజేష్, లోగీసు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడి: మండలంలోని కిర్లంపూడి, వీరవరం, గెద్దనాపల్లి గ్రంథాలయాల్లో 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలు మంగళవారం ప్రారంభించారు. మాజీ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన జాతీయ నాయకుల జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు.



ఏలేశ్వరంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దేవస్థానం మాజీ చైర్మన్ రామ్‌కుమార్‌కు ఘన నివాళి

అన్నవరం: అన్నవారం దేవస్థానం ఐదో తరానికి చెందిన వ్యవస్థాపక ధర్మకర్త, ఆలయ మాజీ చైర్మన్ రాజా ఐవీ రామ్‌కుమార్ వర్ధంతిని చైర్మన్‌గారి బంగ్లాలో నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, పలువురు సిబ్బంది, గ్రామ ప్రముఖులు మంగళవారం రామ్‌కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. స్థానిక బెండపూడి గ్రామశివార్లలోని శాంతివర్ధిన మానసిక వికలాంగుల స్కూల్ విద్యార్థులకు పండ్లు, మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేశారు. స్థనిక వ్యాపారవేత్త వీర్ల సూరిబాబు, విశ్రాంతి వ్రతపురోహితులు కర్రి వైకుంఠం, కర్రి సూర్యనారాయణ, చైర్మన్ బంగ్లా సిబ్బంది అత్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో శివనామస్మరణ



తపోవనం ఆశ్రమంలో స్ఫటిక శివలింగానికి పంచామృతాభిషేకాలు చేస్తున్న పీఠాధిపతి సరస్వతీ మహాస్వామి



ప్రత్తిపాడు మండలం ఏలూరులో నగర సంకీర్తన

తుని రూరల్: కార్తికమాసం ప్రారంభంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో మార్మోగాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, శివాలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించి అభిషేకాలు నిర్వహించారు. కుమ్మరిలోవ తపోవనంలో పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి ఆధ్వర్యంలో వేదపండితులు, వేద విద్యార్థులు కార్తిక పూజలు నిర్వహించారు. స్ఫటిక శివలింగానికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు, గోపూజ నిర్వహించారు. ఎస్.అన్నవరంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతిరోజు కార్తిక దామోదర పూజ, ఆకాశ దీపారాధన పూజలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. తేటగుంట, టి.తిమ్మాపురం, హంసవరం, జగన్నాథగిరి, చామవరం శివాలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి, అభిషేకాలు నిర్వహించారు.

ఏలేశ్వరం: కార్తికమాసం మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఈ నెల భక్తులు వేకువజామునే లేచి తలస్నానం చేసి శైవక్షేత్రాల్లో శివుడిని దర్శించుకుంటారు. స్థానిక ఏలేరు నది ఒడ్డున ఉన్న రాజరాజేశ్వరీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అర్చకులు మహేష్, శేఖర్ ఆధ్వర్యంలో కార్తికమాస వేడుకలు జరగనున్నాయి.

ప్రత్తిపాడు: స్థానిక అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి పంచాయతన ఆలయం భక్తులతో నిండిపోయింది. స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు ధ్వజస్తంభాల వద్ద దీపాలు వెలిగించారు. సామూహిక అభిషేకాల్లో దంపతులు పాల్గొన్నారు. గ్రామాల్లో నగర సంకీర్తన నిర్వహించారు. మండలంలోని ఏలూరు, పెదశంకర్లపూడి తదితర గ్రామాల్లో గోమాతకు పూజలు చేశారు.

ఉత్సాహంగా బాలల దినోత్సవం



తుని బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న పరిషత్ ప్రతినిధులు



ఏలేశ్వరంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



కేజీబీవీలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థినులు

తుని: భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా భారత వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించామని తుని శాఖ అధ్యక్షుడు పి.లక్ష్మణాచార్యులు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వివిధ పోటీల్లో విజయం సాధించిన బాలికలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, భారత వికాస్ పరిషత్ ప్రతినిధులు ఎంవీవీ సూర్యనారాయణ రాజు, సత్యనారాయణ, శంకర్, చదరం శివాజీ, వేణుగోపాల్‌స్వామి, ప్రసాద్, ప్రధానోపాధ్యాయిని నూకరత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పట్టణ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

ఏలేశ్వరం: పట్టణంలో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల గల పిల్లలకు ఎంపీపీ బిస్కట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ అబ్బాయి, ఈఓపీఆర్డీ సూర్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

తుని రూరల్: వి.కొత్తూరులోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ప్రిన్సిపాల్ అమృతవాణి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి, మాజీ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థినులకు వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రత్తిపాడు: మండలంలోని వివిధ పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలల వేసి, ఘనంగా నివాళులర్పించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

గోకవరం: భూపతిపాలెం గురుకుల పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ బేతపూడి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు నగదు పురస్కారం, ప్రశంశా పత్రాలు, మెడల్స్, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఎం.రత్నకుమార్, ట్రెజరర్ ఎన్.అచ్చిరెడ్డి, ఫౌండర్ వర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ పరమహంస, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శంఖవరం: మండలంలోని పాఠశాలల్లో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి నివాళి అర్పించారు. విద్యార్థుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

తొండంగి: వాకదారిపేటలోని కేజీబీవీలో మంగళవారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్జేడీ నాగమణి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థుల పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. చైల్డ్‌రైట్స్ కమిషన్ స్టేట్ కమిటీ సభ్యురాలు ఆదిలక్ష్మి, కేజీబీవీ ప్రిన్సిపాల్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

బాధితులకు న్యాయం: విక్టర్ ప్రసాద్

ఏలేశ్వరం: ఇటీవల జరిగిన సంఘటనలో నష్టపోయిన బాధితులకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్‌ప్రసాద్ అన్నారు. తిరుమాలి గ్రామంలో ఇటీవల దళితులపై జరిగిన దాడి నేపథ్యంలో మంగళవారం ఆయన బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడిలో నష్టపోయిన బాధితులకు అన్నివిధాల ఆదుకుంటామన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా అధికారులకు ఆదేశాలు ఇస్తామన్నారు. బాధితులు తమకు పెండింగ్‌లో ఉన్న ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరగా ఆయన స్పందించారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీఓ కిషోర్, పెద్దాపురం డీఎస్పీ లతాకుమారి, తహసీల్దార్ చిన్నారావు, సీఐ శేఖర్ బాబు, ఎస్సై జిసతీష్, ఈఓపీఆర్డీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



తిరుమాలిలో బాధితులతో మాట్లాడుతున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్